
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 202 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.16.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# నేను పాలకుడిని కాదు.. సేవకుడిని



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తాము పాలకులం కాదు సేవకులమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమకు సేవ చేయడానికే ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. పాలకుడిగా తాను ఎప్పుడూ ప్రవర్తించలేదని, సేవకుడిగా మాత్రమే వ్యవహరిస్తున్నట్టు చెప్పారు. నేనే రాజు నేనే మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించారని చెప్పారు. గెలుపు ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుం టానని చెప్పానన్నారు. వివిధ వర్గాలను పరిపాలనలో భాగస్వాములను చేయాలనే ఆలోచన తనదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎస్సీలు 17 శాతం ఉంటే తమ ప్రభుత్వంలో 30 శాతం ఉన్నారన్నారు. దళితులకు మూడు మంత్రి పదవులు, స్పీకర్ ఇచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి వారికి మేలు చేశామన్నారు. సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా చేయడం తమ ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

అచ్చంపేట అడవుల్లో 20 ఎకరాల్లో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేటలో 20 ఎకరాల్లో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రం నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పుణ్యక్షేత్రాన్ని వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేసి ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రం నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ముఖ్యమంత్రి రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.

తన ప్రజా జీవితంలో జెడ్పీటీసీగా విజయం సాధించడం మొదలు ముఖ్యమంత్రిగా తాను కొనసాగుతున్న క్రమంలో 20 ఏండ్లలో లంబాడాలు తనకు అండగా నిలిచారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ హయంలో ల్యాండ్ సీలింగ్‌ను తెచ్చి భూములను పంచారనీ, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం పంచేందుకు ప్రభుత్వం వద్ద భూములు లేవనీ, దేశాన్ని ఏలేందుకు ఏ చదువులు ఎంత చదువుకున్నా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సోషల్, ఎకనామిక్, క్యాస్ట్ సర్వేను ఆయన ప్రస్తావిస్తూ, గతంలో మాదిరిగా భూములుంటేనే ధనవంతులనే పరిస్థితి లేదని తెలిపారు. చదువుకుంటేనే ధనవంతులుగా మారుతున్నారని ఆ సర్వేలో గమనించినట్టు చెప్పారు. భూములు, తాత్కాలిక సంక్షేమం మరిచి బంజారాలు చదువుకోవాలని సీఎం సూచించారు. చదువే వారి భవిష్యత్తును మారుస్తుందని ఆయన తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, పునర్నిర్మాణంలో లంబాడాల పాత్ర తీసివేయలేనిదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సురేష్ నాయక్, కవితా నాయక్ తదితరుల ఆత్మ బలిదానాలు చేశారని ఆయన ఉదహరించారు. వారికి సంక్షేమంలో, అభివృద్ధిలో, ప్రభుత్వ పాలనలో సముచిత భాగస్వామ్యం, గౌరవం దక్కాల్సి ఉందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్లను వేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రినీ, ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. అటవీ నిబంధనలు అడ్డుగా ఉన్న తండాల్లో విద్యుత్ సరఫరాకు సోలార్ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అచ్చంపేటలో ప్రయోగాత్మకంగా 40 వేల పంప్ సెట్లకు సోలార్ విద్యుత్ ఇచ్చేందుకు ఎంపిక చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

గత ప్రభుత్వం 10 ఏండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామనీ, దీంతో మార్కెట్‌లో గతంలో రూ.60 కేజీ ఉన్న సన్నబియ్యం ధర రూ.40కి పడిపోయిందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, స్వయం సహాయక సంఘాలను వెయ్యి బస్సులకు యజమానులను చేశామనీ, వెయ్యి మెగావాట్ల సోలర్ ప్రాజెక్టును అప్పగించామనీ, హైటెక్ సిటీలో విలువైన భూమిని మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం కేటాయించామనీ, హాస్టల్ బాలికలకు కాస్మొటిక్స్ ఛార్జెస్‌ను 200 శాతం పెంచినట్టు తెలిపారు. గ్రూప్స్‌తో పాటు ప్రభుత్వం చేపట్టిన 70 వేల నియామకాల్లో 85 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉద్యోగాలు సాధించారని తెలిపారు.

మున్సిపల్ ఫలితాలు నా పనితనానికి గీటురాయి

నేనే రాజు .... నేనే మంత్రి అంటే కొంత మంది సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రిగా, మున్సిపల్ శాఖ మంత్రిగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపోటములకు తనదే బాధ్యత అని చెప్పినట్టు ముఖ్యమంత్రి వివరించారు. ఎన్నికలకు ముందు 12 ఏండ్లు కేంద్రంలో ఉన్న పార్టీ, పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన పార్టీ, రెండేండ్లుగా తమ పాలనను బేరీజు వేసుకుని ఓటు వేయాలని తాను కోరినట్టు ఆయన గుర్తుచేశారు. తాము పాలకులం కాదనీ, సేవలకులమని గతంలోనే తాను చెప్పిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గుర్తుచేశారు. సేవకునిగానే బాధ్యతలు నిర్వహిస్తున్నాననీ, ఏ వర్గాలైతే తనకు అవకాశమిచ్చారో ఆ వర్గాలకు సేవ చేయాలన్నదే తన ప్రయత్నమని స్పష్టం చేశారు. జఠిలంగా మారిన ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాననీ, బుడగ జంగాలకు చెందిన పిల్లలకు ఎంబీబీఎస్‌లోనూ సీట్లు వచ్చాయని తెలిపారు. తాను చేసిన పని ఫలితాలను ఇస్తోందన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే, అది జీర్ణించుకోలేక, అర్థం కాక, అర్థమైనా స్వీకరించే మనసు వారికి లేదని ఆయన విమర్శించారు.దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన వారిని ఆ దళితున్నే అధ్యక్షా అని మైక్ అడిగే పరిస్థితిని తెచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభాలో 15 శాతం ఉన్న ఎస్సీలకు ప్రభుత్వంలో 30 శాతం అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రజలు ఆశీర్వదించినంత కాలం ఉంటాననీ, పరిణామ క్రమంలో ఇతరులు రావాల్సిందేనన్నారు. అప్పటి వరకు ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్నదే తన ఆలోచన అని తెలిపారు. ప్రజా తీర్పును తప్పుపట్టొద్దని ఆయన సూచించారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం, ఓడిపోతే కుంగిపోవడం తనకు అలవాటు లేవన్నారు. 20 ఏండ్లలో ఎన్నో హోదాలు చూసిన తాను ఏనాడు ప్రజలకు దూరం కాలేదనీ, మరో 20 ఏండ్లు పేదల కోసమే పని చేస్తానని చెప్పారు. సంత్ సేవాలాల్ లంబాడాల కోసం చేసిన కృషిని ముఖ్యమంత్రి కొనియాడారు.

సేవాలాల్ మార్గాన్ని అనుసరిస్తాం -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ విద్య, ఉపాధి, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వమే లక్ష్యంగా గిరిజన సమాజాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గిరిజన సమాజంలో పెను మార్పులకు దోహదపడ్డ గొప్ప సంస్కర్త సేవాలాల్ బోధించిన సమానత్వం, సత్యం, శ్రమ, సామాజిక ఔన్నత్యం వంటి విలువలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని మంత్రి సూచించారు. సేవాలాల్ జయంతికి ఇస్తున్న నిధులను రూ.10 కోట్లకు పెంచాలని అభ్యర్థించారు.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

## సింగరేణి కార్మికుల కోసం పోరాటం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలో జరుగుతున్న దోపిడీని అడ్డుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కొత్తగూడెంలో బీఆర్ఎస్ తన మద్దతు సీపీఐకి ప్రకటించిందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి సింగరేణి దోపిడీలో భాగస్వాములై సంస్థను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సీపీఐ కాంగ్రెస్ ఇప్పటికే అలయన్స్ లో ఉన్నాయనీ, కొత్తగూడెంలో మేయర్ పదవి పంచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదన్నారు. ఏఐటీయూసీ ఈ పొత్తును ఎందుకు అంగీకరించిందో తెలియదన్నారు. దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయో తాను చెప్పలేనని వ్యాఖ్యానించారు.

అయితే ఎవరు కలిసి వచ్చినా, కలిసి రాకపోయినా సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల హక్కుల కోసం గతంలో ఎట్లా పోరాడామో భవిష్యత్తులో కూడా అలాగే పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 34 చోట్ల హంగ్ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఎత్తుకుపోవడం, ప్రలోభపెట్టడం, పోలీసులను ఇంటింటికి పంపించడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలు జరుగుతున్నాయన్నారు. సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని తెలంగాణ భవన్‌లో ఘనంగా జరుపుకోడం ఆనందంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భుక్యా జాన్సన్ రాథోడ్, వాల్యా నాయక్, రామచంద్రు నాయక్, రాంభల్, గాంధీ నాయక్, కరాటే రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితర నేతలతో కలిసి భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు.



# ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా





పరిశీలిస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సోమవారం జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు వేదిక, సీటింగ్ ఏర్పాటు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార స్థలాలను తనిఖీ చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం గౌరవప్రదంగా జరిగేలా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమయపాలనతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**మున్సిపల్ కార్యాలయంలో జరగనున్న ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలు.**
**ఎన్నికల నియమావళి అమలులో ఉంది.**
**అనుమతులు లేనిదే విజయోత్సవ ర్యాలీలు చేయరాదు.**
**టపాకాయలు పేల్చరాదు, డీజేలకు అనుమతులు లేవు.**
**వినాయక్ చౌక్, మున్సిపాలిటీ కార్యాలయం, సత్నాల బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్ లలో ప్రజలు ముగ్గురు కంటే ఎక్కువగా గుమ్మిగూడి ఉండరాదు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**



అదిలాబాద్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో జరగనున్న మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, చట్టబద్ధంగా జరగేందుకు మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయబడుతుందని ఆయన వెల్లడించారు. పట్టణంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సందర్భంగా, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, టపాకాయలు పేల్చరాదని, డీజేలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. వినాయక్ చౌక్, మున్సిపాలిటీ కార్యాలయం పరిసర ప్రాంతాలు, సత్నాల బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్ ప్రాంతాల్లో ప్రజలు ముగ్గురి కంటే ఎక్కువగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. ఎన్నికల సమయంలో రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా ప్రవర్తించరాదని సూచించారు. ప్రజలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు మరియు వారి అనుచరులు పోలీసులకు సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని డీఎస్పీ జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయక చౌక్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు ఎన్నికలు జరిగే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉ ండనున్నట్లు పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు.

# దాతల సహకారంతో దేవాలయం అభివృద్ధి చేస్తాం



మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేస్తామని దేవాలయ చైర్మన్ కుపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని వెలుగోముల లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ కాంపౌండ్ నిర్మాణానికి సర్పంచ్ సువర్ణ, దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలు ఆయన మాట్లాడుతూ.. శిథిలా వ్యవస్థలో ఉన్న దేవాలయం ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రజల సహకారంతో కొత్త పాలక మండలి పెండింగ్ పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజలు కూడా దేవాలయ అభవృద్ధికి సహకరించాలని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో దేవాలయంతో పాటు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ సువర్ణమ్మ అన్నారు. నూతన పాలకమండలి దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం గ్రామస్తులు ఎంతో సంతోషపడతారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మమ్మ వెంకటయ్య వార్డ్ నెంబర్ సంపంగి నీలవే ణి, వెంకటస్వామి, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, శ్రీధర్ రావు , బాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీరాజీ వైస్ చైర్మన్ బాలు, మాజీ సర్పంచ్ మన్యం రెడ్డి, రఘుపతి రెడ్డి, మాధవరెడ్డి, కృష్ణయ్య, కృష్ణయ్య, వెంకటయ్య గౌడ్, మాసయ్యగౌడ్ , రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి



మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రజలు ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఆయా గ్రామాలలో శివాలయంలో ఒక్కపొద్దులతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ చల్లగా ఉ ండాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. చిల్వేర్ గ్రామంలో సర్పంచ్ నాగరాజ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





స్వామివారిని దర్శించుకున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ మహాశివరాత్రి సందర్భంగా పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం, అర్చనలు చేసి నియోజకవర్గ ప్రజల సుఖశాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిరిచెల్మ సర్పంచ్ కాలే రవీందర్, ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువజన అధ్యక్షుడు క్రాంతి కుమార్, నాయకులు బుక రాములు, యండి సద్దాం,బత్తుల లక్ష్మణ్, మౌలానా తదితరులు పాల్గొన్నారు

# కదిలికి పోటెత్తిన భక్తులు

**ఆ దేవదేవున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న భక్తులు**
**నిరంతరం కొనసాగిన అన్నదాన కార్యక్రమం**
**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు.**





కదిలి లో మహాదేవుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు



అటవీ శాఖ అధికారిని ఘనంగా సన్మానించిన కదిలి ఆలయ కమిటీ సభ్యులు



విద్యుత్ శాఖ డిఇ నాగరాజు దంపతులను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా దీలావర్పూర్ ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ మండలంలోని కాల్వ లక్ష్మీ నరసింహ టెంపుల్ కదిలి పాపహరేశ్వర అన్నపూర్ణ మాత ఆలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులు ఉదయం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు ఆ దేవదేవున్నీ దర్శించుకొని పులకించిపోయారు వారి యొక్క మొక్కులను సమర్పించుకున్నారు దట్టమైన అడవిలో ఆ దేవుడి సన్నిధిలో పచ్చటి చెట్ల మధ్య ఆనందంగా గడిపారు పోలీసులు గట్టి బందోబస్తుఏర్పాటుచేశారుట్రాఫిక్‌కు ఎటు వంటి ఇబ్బందులు లేకుండాఎక్కడికక్కడ పార్కింగ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్సమస్య రాకుండాకట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగింది


# నేడే మున్సిపల్ పాలకవర్గాల ప్రమాణస్వీకారం

## భైంసాలో ముందస్తు పోలీసు భద్రత.......

నిర్మల్ జిల్లా భైంసా, ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ భైంసా మరియు చుట్టూ పక్క గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నేడు ఉదయం 11 గంటలకు భైంసా పురపాలక సంఘంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం జరుగును. ఈ కార్యక్రమం సందర్భంగా ముందస్తు భద్రతా చర్యల దృష్ట్యా, సోమవారం నిర్వహించబడే వారసంత (మార్కెట్) ఈ వారం నిర్వహించబడదు. అందువలన భైంసా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరడమైనది భైంసా మునిసిపల్ కమిషనర్,

# శివనామ స్మరణతో మారుమోగిన గోదావరి





జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలోని కలమడుగు ధర్మారం బాదంపల్లి చింతాగూడ రోటి గూడ రాంపూర్ తిమ్మాపూర్ తబలాపూర్ గ్రామాలు ఆదివారం తెల్లవారుజామునంచే శివనామ స్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల శివ భక్తులు తెల్లవారుజామునే గోదావరి కి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలు ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా తపాలాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి శివాలయం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.. గోదావరిలో ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళల కోసం స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు...

# నూతన పాలకవర్గానికి ఆలేరు ప్రజల అభినందనలు

ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డుల్లో గెలుపొందిన కౌన్సిలర్లకు ,మున్సిపాలిటీ ఏర్పడి రెండవ దఫా ఎన్నికలు జరిగి సోమవారం నాడు పదవీ బాధ్యతలు చేపడుతున్న చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఆలేరు పట్టణ ప్రజల అభినందనలు తెలియజేసారు పట్టణాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే పార్టీలకతీతంగా కౌన్సిలర్లు ప్రయత్నం చేయాలని, కౌన్సిలర్ అధికారుల మధ్యన ఐక్యమత్యం ,ఎమ్మెల్యే, ఎంపీ సహకారం తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో ప్రధానంగా,పారిశుధ్యం,వీధిలైట్లు,తాగునీరు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని తెలిపతారు. మున్సిపాలిటీ తాగునీరు మీద దృష్టి పెట్టాలని కోరారు. ఇంటింటికి స్వచ్ఛమైన నీరుని మున్సిపాలిటీ ద్వారా అందించి , కుక్కలు



,కోతులు, పందులు, దోమల బెడద నివారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఛాయా సోమేశ్వరాలయానికి కేంద్రం యునెస్కో గుర్తింపు తేవాలి

నల్లగొండ :అమృత్ తెలంగాణ: 11వ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక ఛాయా సోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని రోడ్లు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం పానగల్ లోని చారిత్రాత్మక పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం మహాశివరాత్రి సందర్భంగా ప్రజలు ఇచ్చిన కానుక అని మంత్రి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ మహా శివున్ని వేడుకున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను గెలుచుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. మేయర్ ఎన్నిక తర్వాత అభివృద్ధి పనులను వేగవంతంగా చేయడం జరుగుతుందని తెలిపారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడంతో పాటు గ్రీన్ సిటీగా మారుస్తామని పేర్కొన్నారు. పానగల్ దేవాలయాల సమీపంలోని చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి మరో చోటికి తరలిస్తామని స్పష్టం చేశారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగోని



యాదయ్య, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గురీజాల నరేందర్, బుర్రి యాదయ్య, కొమ్మనబోయిన జానీ యాదవ్, కోడిదల ఎల్లయ్య, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్ గుండగోని శ్రీను తదితరులు ఉన్నారు.

# కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..

ఆలేరు రూరల్ :అమృత్ తెలంగాణ: మండలం కొల్లూరు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం రోజున ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా కొల్లూరు గ్రామంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి దంపతులు, జనగామ నరసింహారెడ్డి,సుశీల దేవి ఫౌండేషన్ చైర్మన్,గ్రామ సర్పంచ్ జనగామ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్, విశ్రాంత ఉపాధ్యాయులు జనగామ జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గ్రామ పెద్దలు కొంతం లక్ష్మీనరసింహయ్య గౌడ్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్రోజు వెంకటేశ్వర రాజు, చిట్టోజు శ్రీనివాసచారి,చిట్టోజు బ్రహ్మాచారి, శ్రీరామ్ చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గంధమల అశోక్, మాజీ



ఎంపిటిసి ఆరే ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందుల సురేష్ గౌడ్, డప్పు కళాకారులు గ్యాదపాక రాజు, మధు తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా కొల్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచింది. "హర హర మహాదేవ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# ఇబ్రహీం నగర్ శివాలయంలో పూజలు

చిన్నకోడూరు : అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామంలోని శివరాత్రి పండుగ పురస్కరించుకొని అదివారం త్రికుటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాయకశీ గంట మహేష్ ఉపాధ్యక్షులు సాయి కృష్ణ తెలిపారు. రేపు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతోని భక్తులకు రేపు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాకతీయుల కాలంలో ఈ దేవాలయం వెలిసినట్లు తెలిపారు. ఈ అలయం మహిమగలఆలయమని తెలిపారు.



కార్యక్రమంలో కోశాధికారికొంతం ప్రశాంత్,పాషికంటి సత్యం, నెమలి రామచంద్రం, గ్రామ పెద్దలు నాయకం చంద్రం , నాయకం గంటచంద్రం,ముస్కిరి బాలయ్య,తంగలపల్లి బుచ్చయ్య నాయకంరాజునాయకంరంజిత్ పలువురు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో జిల్లాస్థాయి ఖో ఖో టోర్నమెంట్ ప్రారంభం

చౌటకూర్ : అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు జరుగనున్న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి సీజన్ 3 ఖో ఖో ఓపెన్ టు ఆల్ క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు శాగని హరికిషన్ గ్రామ సర్పంచ్ పార్కల రాం రెడ్డి, సరఫ్ పల్లి సర్పంచ్ రాంచంద్ర రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి18 జట్లు పోటీ పడుతున్నాయి. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు పాఠశాలలో వసతి ఏర్పాటు చేసి భోజన సౌకర్యాలు ఏర్పరిచారు. ఆదివారం సెమీ ఫైనల్,ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించనున్నారు. ఎల్ఈడి, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో సైతం క్రీడలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని



జిల్లా ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ. 20,000, ద్వితీయ బహుమతి రూ. 15,000, తృతీయ బహుమతి10,000 రూపాయలతో పాటు ట్రోఫీలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామాగౌడ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, కోశాధికారి నాగాగౌడ్, సంయుక్త కార్యదర్శి త్రిశూల్, ఉపాధ్యక్షులు కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, అరుణ, ఉపసర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ, వార్డు మెంబర్లు, ఆర్గనైజర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్..



భువనగిరి : అమృత్ తెలంగాణ:ఈ నెల 16 తేదీన న ఉదయం 11.00 గంటలకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మంచి వాతావరణంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, కౌన్సిలర్ల కు ప్రమాణ స్వీకార ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదివారం రోజు పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తప్ప కుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తం ఉండాలని మున్సిపల్ కమీషనర్ కు

అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ రామలింగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలతో సర్వం శివోహం..



తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. మండలంలోని తుంగతుర్తి,అన్నారం, కొత్తగూడెం,వెంపటి గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకాలు,బిల్వదళార్చనలు, పంచామృతాభిషేకాలు,శివ కళ్యాణం,అభిషేకాలు, అఖండ దీపారాధనలు,అర్చనలతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఆలయాలను నిర్వాహకులు విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా అలంకరించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయాల్లో రాత్రి జాగారణ ఉండే భక్తులకు ప్రత్యేక పూజలు, భజన కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు



రాజన్న సిరిసిల్ల : రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు



మర్రిగూడ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి వట్టిపల్లి ఎక్స్ రోడ్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్,కొండూరు సర్పంచ్ సీతారాం నాయక్,మాజీ సర్పంచ్ కుంభం మాధవరెడ్డి,మర్రిగూడ ఉపసర్పంచ్ రమేష్,తండా యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విషాదం..ఆపరేషన్ వికటించి గర్భిణి మృతి

హైదరాబాద్ : సిద్దిపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆపరేషన్ వికటించి గర్భిణి మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన సిద్దిపేటలోని మానస హాస్పిటల్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని చిన్న కోడూరుకు చెందిన అశ్విని అనే గర్భిని చికిత్స కోసం మానస హాస్పిటల్ చేరింది. కడుపులో బిడ్డ ఆరోగ్యం బాగా లేదని ఆపరేషన్ చేశారు.

# ఘనంగా విశ్వదీప్తి వార్షికోత్సవం.!



మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: మండలంలో కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించినట్లుగా పాఠశాల పిన్స్ పాల్ అండ్ కరస్పాండెంట్ ఎంకె సుదర్శనన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ,ఉప సర్పంచ్ లకావత్ సవేందర్, మండల విద్యాధికారి లక్ష్మన్ బాబు తోపాటు పలువురు హాజరై మాట్లాడారు పేద విద్యార్థులకు తక్కువ పిజులతో ఆంగ్లబోధన అందించడంపై కరస్పాండెంట్ ను అభినందించారు. ఇలాంటి వార్షికోత్సవాలు భవిష్యత్ లో మరిన్ని జరుపులోవాలని ఆకాంక్షించారు.అంతకముందు పలువురిని శాలువాలు,సీల్డ్ లతో కరస్పాండెంట్ సత్కరించారు.చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆయా ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్స్, వార్డు సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నైన గుళ్లలో వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



మల్హార్ రావు : అమృత్ తెలంగాణ:మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిదిలోగల పివినగర్ అటవీప్రాంతం, మానేరు ప్రక్కనున్న పురాతనమైన నైన గుళ్లలోని మహ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరగింది. ఈ వేడుకను ఆదివారం కొయ్యూర్ సర్పంచ్ కొండ రాజమ్మ,తాడిచెర్ల మాజీ పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య దంపతులు, మాజీ జెడ్పిటిసి అయిత కోమల-రాజిరెడ్డి దంపతులు, ఆలయ కమిటీ, ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం వేద పండితులచే అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి తిలకించడానికి భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల నుంచి వేలాది సందర్శకులు తరలివచ్చారు. అనంతరం సందర్శకులకు అన్నదానం నిర్వహించారు.

# మారు మ్రోగిన శివనామ స్వరం



నెల్లికుదురు :అమృత్ తెలంగాణ: మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో వివిధ ఆలయాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయాలలో వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే గ్రామాలలో భక్తిశ్రద్ధలతో భక్తులు తలంటు స్నానాలు చేసి ఇండ్లను శుభ్రపరచుకొని ఆలయాలలో భార్య పిల్లలు భర్త ఆలయాలలోకి వెళ్లి మొక్కిన ముక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన కోరికలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో సర్పంచులు ఉప సర్పంచ్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీలు గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమంలో నిర్వహించారు.

# గాంధీ నగర్ లో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



గోవిందరావుపేట : అమృత్ తెలంగాణ: మండలం లోని గాంధీనగర్ గ్రామంలో ఆది వారం సేవాలాల్ 287వ జయంతి వేడుకలను గాంధీనగర్ గ్రామంలోని అభయ ఆంజనేయ ఆలయంలో గ్రామ సర్పంచ్ బానోత్,నిర్మల వెంకన్న ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న బంజారా జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి జాతిని సన్మార్గంలో నడిపించిన గొప్ప వ్యక్తి సేవాలాల్ అని బంజారాలను ఉన్నంతవరకు సేవాలాల్ సేవలు గుర్తుండిపోతాయని అన్నారు

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు




మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం పటిష్టంగా నిర్వహించే బంజారా ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆన్ సాన్ పల్లి గ్రామంలో సేవాలాల్ జయంతిని బంజారా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో జెండా ఆవిష్కరణ చేసి యూత్ నాయకుడు బానోత్ రాజ్ కుమార్ (ఢిల్లీరాజు) మాట్లాడారు. బంజారా బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగతి సాధించాలని, సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, బంజారా సాంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా యువసేన నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!




తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్దే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది.

# టాప్ స్టార్లు చేయలేనిది విజయ్ చేస్తున్నాడు



ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఈ మధ్య అది మరీ ఎక్కువైపోయింది. 2023లో హాయ్ నాన్న సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమైన శౌర్యువ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ ను తన అకౌంట్ లో వేసుకున్నాడు. హాయ్ నాన్న లాంటి కత్తిమీద సాము కథను అతను డెలివర్ చేసిన విధానం అందరినీ మెప్పించింది. దీంతో హాయ్ నాన్న తర్వాత శౌర్యువ్ ఎవరితో సినిమా చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగిపోయింది. కానీ ఆ సినిమా రిలీజై ఏడాది దాటినా ఇప్పటికీ శౌర్యువ్ తన నెక్ట్స్ మూవీని అనౌన్స్ చేసింది లేదు. మధ్యలో ఎన్టీఆర్ తో సినిమా చేస్తాడని అన్నారు కానీ అది పట్టాలెక్కలేదు. ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను రెడీ చేసుకున్నాడు. ఆ యాక్షన్ మూవీని ఎన్టీఆర్ తో పట్టాలెక్కించడానికి శౌర్యువ్ ఎన్నో రకాలుగా ప్రయత్నించాడు కానీ తారక్ షెడ్యూల్ పలు సినిమాలతో లాక్ అయిపోవడంతో ఈ టాలెంటెడ్ డైరెక్టర్ అదే కథతో మరో హీరోని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు టాలీవుడ్ టాలెంటెడ్ హీరో, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి తో కింగ్‌డమ్ సినిమా చేస్తున్న విజయ్, ఆ తర్వాత రవికిరణ్ కోలా తో ఓ సినిమా, రాహుల్ సాంకృత్యన్ తో ఓ సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండింటి తర్వాత విజయ్ చేయబోయే సినిమా శౌర్యువ్ తోనే అని సమాచారం. దీని గురించి ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేదు కానీ ఇప్పటికే శౌర్యువ్- విజయ్ మధ్య డిస్కషన్స్ ఆఖరి దశకు చేరుకున్నాయంటున్నారు. అయితే గతంలో గౌతమ్ తిన్ననూరి, రామ్ చరణ్ తో సినిమా చేయాలనే ఆలోచనతో అతనికి ఓ కథ చెప్పగా, అది అనౌన్స్‌మెంట్ వరకు వచ్చి ఆగిపోయింది. అదే కథను గౌతమ్ ఇప్పుడు విజయ్ తో కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కిస్తుండగా, ఇప్పుడు ఎన్టీఆర్ తో చేద్దామని శౌర్యువ్ రాసుకున్న కథను కూడా విజయే ఒప్పుకోవడం విశేషం.

# మహేష్-బన్నీల్లో ముందొచ్చేది ఎవరు?



ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న అడ్వెంచర్ థ్రిల్లర్ పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందనే అంచనాలున్నాయి. అటు ఐకాన్ స్టార్ 22 సెట్స్ కు వెళ్లకముందే భారీ అంచనాలు నెలకొంటున్నాయి. - రీ-రిలీజ్ బ్లాస్ట్: నార్త్ అమెరికాలో 'జవాన్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడీ రెండు సినిమాల్లో ఏది ముందు రిలీజ్ అవుతుంది? అన్నది ఆసక్తికరంగా. ఎస్ ఎస్ ఎంబీ 29 రిలీజ్ ఏడాదిని రాజమౌళి ఇంకా ప్రకటించలేదు. ఎలా లేదన్నా ఏడాదిన్నర తర్వాతే ఆ సినిమా రిలీజ్ ఉండే అవకాశం ఉంది. ఇంకా అంతకు మించే సమయం తీసుకునే ఛాన్స్ ఉంది. బన్నీ చిత్రం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ సినిమా మహేష్ కి పోటీగా ఎలా అంటారా? అట్లీ నుంచి రిలీజ్ అయిన సినిమా లేవి ఇంత వరకూ డిలే కాలేదు. చెప్పిన సమయానికే రిలీజ్ అయ్యాయి. అట్లీ వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. అయితే అవన్నీ కమర్షియల్ చిత్రాలు కాబట్టి సాధ్యమైంది. కానీ బన్నీ సినిమా టెక్నికల్ అంశాలతోనూ ముడి పడి ఉంది. అలాంటప్పుడు సమయం కూడా ఎక్కువగానే పడుతుంది. ఇప్పుడెలా సాధ్యమంటే? అట్లీ ప్రారంభానికి ముందే ఓ ప్రణాళికతో రంగంలోకి దిగాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ నుంచే పోస్ట్ ప్రొడక్షన్ కి సంబంధించిన పనుల కోసం హాలీవుడ్ స్టూడియోలతో సంప్రదింపులు జరుపుతున్నాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!




అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. మృణాల్ ఠాకూర్ అలియాస్ సతీమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com